దేవాదాయ శాఖ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ఖిలీల్‌వాడి, ఆగస్టు 1: జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన సహాయక కమిషనర్‌గా విజయరామరాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు ఆయనను ఆశీర్వదించారు.

కోటగిరి తహసీల్దార్‌గా గంగాధర్: కోటగిరి, ఆగస్టు 1: కోటగిరి తహసీల్దార్‌గా గంగాధర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తహసీల్దార్ గంగాధర్ అన్నారు.

దమ్మన్నపేట్‌లో డెంగీ నివారణ శిబిరం

ధర్పల్లి, ఆగస్టు 1: మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో డెంగీ వ్యాప్తి నివారణపై ప్రత్యేక శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. ఇటీవల డెంగీ కేసును గుర్తించడంతో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. అనంతరం సీతాయిపేట్‌లో గ్రామస్తులకు ఎంపీడీవో మొక్కలను పంపిణీ చేశారు.

డబుల్ ఇండ్లు పంపిణీ చేయాలి

కంఠేశ్వర్/ ఖిలీల్‌వాడి, ఆగస్టు 1: గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.

4, 5వ తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు

ఖిలీల్‌వాడి, ఆగస్టు 1 : నగరంలోని కొత్తగంజ్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో ఈ నెల 4,5వ తేదీల్లో ఉమ్మడి జిల్లా నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఐ నాయకులు కంజర భూమయ్య, ఓమయ్య, సుధాకర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా కౌన్సిల్, ప్రజాసంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఉదయం 11 గంటల వరకు హాజరుకావాలని కోరారు.

వాగులో కొట్టుకొచ్చిన మృతదేహం

వినాయక్‌నగర్, ఆగస్టు 1: నిజామాబాద్ రూరల్ మండల పరిధిలోని కొండూరు గ్రామ వాగు నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొని వచ్చి మత్తడి వద్ద గుర్తించినట్లు రూరల్ పోలీసులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సుమారు 50 నుంచి 55 ఏండ్ల వయస్సు ఉంటుందని పేర్కొన్నారు.

ఆందోళన చెందొద్దు

ఖిలీల్‌వాడి, ఆగస్టు 1 : ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పును, గతంలో ఇచ్చిన తీర్పును కూడా మాలమహానాడు గౌరవిస్తుందని మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసెన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. మాలలందరూ ఆవేశాలకు గురి కాకుండా ఎలాంటి నిరసనలు చేయకుండా ఉండాలని కోరారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.

పునఃపరిశీలించాలి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పునఃపరిశీలన చేయాలని జిల్లా మాలమహానాడు జనరల్ సెక్రటరీ నాయుడు రాజు పేర్కొన్నారు. గురువారంనగరంలో విలేకరులతో మాట్లాడారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, ఎంపీ అర్వింద్‌తో కలిసి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌తో గురువారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని స్థాపించాలని వినతిపత్రం అందజేశారు.
- వినాయక్‌నగర్, ఆగస్టు 1

వేల్పూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏర్గట్లలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం క్షమాపణ చెప్పాల్సిందే...

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 1 : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై జిల్లా వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమయ్యాయి. మహిళా ఎమ్మెల్యేలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్, నందిపేట్, భీమ్‌గల్, మోర్తాడ్, వేల్పూర్ తదితర మండలాల్లో రోడ్లపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆర్మూర్‌లో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, మాజీ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పర్స దేవన్న, నందిపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాయకులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణనందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్ నాయకులు పాల్గొన్నారు. బోధన్ పట్టణం శక్కర్‌నగర్ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను తయారుచేశారన్న సమాచారంతో పోలీసులు గురువారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకుడు ఎంఏ రజాక్ ఇంటిని చుట్టుముట్టారు. ఇంటి ఆవరణలో ఉన్న దిష్టిబొమ్మను పోలీసులు వెంట తీసుకెళ్లారు.

నందిపేటలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్‌లో..

ఆర్మూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలికపై లైంగికదాడి

వినాయక్‌నగర్, ఆగస్టు 1: జిల్లా కేంద్రంలో ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడగా నిందితుడిపై పోక్సో కేసు నమోదుచేసినట్లు రెండో టౌన్ ఎస్సై రాము తెలిపారు. పూసలగల్లీ ప్రాంతంతో ఓ బాలిక(5) ఇంటి ఎదుట ఆడుకుంటుండగా నామ్తబాద్ గణేశ్ అనే వ్యక్తి అక్కడికి వచ్చాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను తన ఇంటికి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, బాలికను వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

వనమహోత్సవంలో భాగంగ నగరంలోని 11వ డివిజన్ 300 క్వార్టర్స్ కాలనీలో మేయర్ దండు నీతూకిరణ్ గురువారం మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అదనపు కమిషనర్ శంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు. కంఠేశ్వర్, ఆగస్టు 1

మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మీసాల మధుకర్‌రావు, దేవేందర్, బొల్లెంక గోపాల్‌రెడ్డి, ప్రేమ్‌దాస్‌నాయక్, లక్ష్మణ్‌రావు, స్వామి, గోపాల్‌నాయక్, మాదస్తు ప్రవీణ్, సామ్యనాయక్ పాల్గొన్నారు. సారంగాపూర్, ఆగస్టు 1

భార్య మృతదేహంతో భర్త ఇంటి వద్ద ఆందోళన

వినాయక్‌నగర్, ఆగస్టు 1: వర్నకట్న వేధింపులతో తమ కూతురు మృతిచెందిందని ఆరోపిస్తూ మృతదేహంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు భర్త ఇంటిఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుకోగా.. ఆరోటౌన్ టౌన్ ఎస్సై మొగులయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మూర్ పట్టణానికి చెందిన ఆశ(28)ను జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌కు చెందిన సులేమాన్ అలీఖాన్‌తో పెండ్లి చేశారు. కొంత కాలంగా సులేమాన్ అదనంగా కట్నం కావాలంటూ భార్యను వేధింపులకు గురిచేయగా.. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి రాజీ కుదిర్చారు. ఆశ నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో ఆడబిడ్డకు జన్మనివ్వగా.. భర్త సులేమాన్ దవాఖానకు వచ్చి కట్నం కోసం గొడవ చేశాడు. దీంతో ఆశ కుటుంబ సభ్యులు ఆరోటౌన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో దవాఖానలో ఉన్న ఆశ గుండెపోటుతో మృతిచెందింది. సులేమాన్ వేధింపులతోనే మరణించిందని కుటుంబ సభ్యులు ఆశ మృతదేహాన్ని భర్త ఇంటికి తీసుకొచ్చి ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేశామని, ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని నచ్చజెప్పడంతో వారు మృతదేహాన్ని ఆర్మూర్‌కు తీసుకెళ్లారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మాక్లూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

మాక్లూర్ / భీమ్‌గల్ / ఆర్మూర్ టౌన్, ఆగస్టు 1: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. భీమ్‌గల్, ఆర్మూర్, మాక్లూర్ మండలాల తహసీల్దార్లకు గురువారం వినతిపత్రాలను అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

సిరికొండలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఉద్యమ ఫలితమే..

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 1: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు సంబంధించి సుప్రీకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు నాంపల్లి హర్షం వ్యక్తంచేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సల్లూరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు టి.మహేశ్వరి, నగర అధ్యక్షుడు రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు పాల్గొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు శ్యామ్ మాదిగ హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సంకెపల్లి విప్లవ్, గట్టు రాజేశ్, దినేశ్, చింటూ పాల్గొన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సిరికొండ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం రాజేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చందూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి దండోరా నాయకులు క్షీరాభిషేకం చేశారు. మోర్తాడ్‌లో మందకృష్ణమాదిగ, పీఎం మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు మాదిగ సంఘం సభ్యులు క్షీరాభిషేకం చేశారు. నవీపేటలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి, దళితరత్న అవార్డు గ్రహీత మోతె భూమన్న తెలిపారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు.

అభ్యసన సామర్థ్యాలను పెంచాలి

అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి నాగయ్య

శక్కర్‌నగర్, ఆగస్టు 1: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంచేలా బోధన చేయాలని బోధన్ నోడల్ అధికారి నాగయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో కాంప్లెక్స్ స్థాయిలో బోధన్, సాలూరా మండలాల ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తాం: డీఎం శ్రీనివాస్

సాలూరా నుంచి బోధన్‌లో చదివేందుకు వస్తున్న తమకు బస్సులు సకాలంలో నడిచేలా చూడాలని పలువురు విద్యార్థులు గురువారం ఆర్టీసీ డిపోలో ఫిర్యాదు చేశారు. దీంతో డీఎం శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడారు. బస్సు వేళల్లో మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు.

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

నవీపేట,ఆగస్టు 1: మండలంలోని మద్దెపల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. కొన్నిరోజుల క్రితం మద్దెపల్లి గ్రామానికి చెందిన రవి, వెంకటేశ్వర్‌రావు వ్యవసాయ భూమి విషయంలో ఘర్షణపడగా ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి వెంకటేశ్వర్‌రావు.. తనను కులం పేరుతో దూషించినట్లు రవి ఫిర్యాదు చేశాడు. ఏసీపీ వెంట నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీశ్‌కుమార్, ఎస్సై యాదగిరిగౌడ్ ఉన్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

భీమ్‌గల్, ఆగస్టు 1: మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీకి చెందిన షేక్ అర్షాద్(36) మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని, అర్షాద్ పెయింటర్‌గా పని చేసేవాడని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

మోర్తాడ్, ఆగస్టు 1: కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో రాజశ్రీనివాస్ గురువారం పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు.

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఏర్గట్ల, ఆగస్టు 1: ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వైష్ణవి, నిఖిత, ప్రభాస్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీపై శిక్షణ పొందినట్లు హెచ్ఎం కృష్ణాచారి తెలిపారు.

గ్రామకమిటీ ఎన్నిక

మోర్తాడ్, ఆగస్టు 1: కోనాసముందర్‌లో గ్రామకమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంతిసాయన్న, ఉపాధ్యక్షుడిగా భూమన్న, కోశాధికారిగా రాజగంగారాం, కొలిప్యాక ఎల్లయ్య ఎన్నికయ్యారు.

వనమహోత్సవం ఆర్మూర్‌టౌన్/బాల్కొండ, ఆగస్టు 1: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి మొక్కలు నాటారు. పట్టణంలోని రంగచారి నగర్, సంతోష్ నగర్, వడ్డెర కాలనీల్లో వన మహోత్సవంలో భాగంగా కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత మొక్కలను అందజేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి బాల్కొండ ఎంపీవో గంగామోహన్ సూచించారు.

యువకుడిపై దాడి..:బాల్కొండ, ఆగస్టు 1: మండల కేంద్రంలోని జక్క శేఖర్ అనే యువకుడిని చితకబాదిన అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై యాసిర్ ఆర్ఫాత్ గురువారం తెలిపారు. తన షాప్ ఎదుట నిలిపిన కారును తొలగించాలని యూసుఫ్‌ను కోరగా మాటామాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో యూసుఫ్ కుమారులు శేఖర్‌ను చితకబాదారు.

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి

బాగేపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 1: పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించడం శ్రేయస్కరమని ఐసీడీఎస్ అధికారులు గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బోధన్ పట్టణంలోని 25వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికా రాథోడ్, అంగన్‌వాడీ టీచర్లు విక్టోరియా రాణి, రత్న, లక్ష్మి, సరోజ, అర్చన పాల్గొన్నారు. రెంజల్ మండలం బాగేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలారాణి, కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని దుర్గానగర్ తండా అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ సునీత గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై వివరించారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి స్వాతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ విజయరాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ నాగరాజు గౌడ్, ఇన్‌చార్జి టీచర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. కోటగిరిలో అంగన్‌వాడీ టీచర్ కట్టు కృష్ణకుమారి, ఇందల్వాయి మండల కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్.శోభ , టీచర్లు ప్రమీల, శోభ, జమున, ఏఎన్ఎం రాధిక తల్లిపాలపై అవగాహన కల్పించారు. సిరికొండ మండలంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

పోలీసుల స్పెషల్ డ్రైవ్

శక్కర్‌నగర్, ఆగస్టు 1: బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ చౌరస్తాలో గురువారం సాయంత్రం పోలీసులు, ఎంవీఐ శాఖ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన 16 వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, ఎంవీఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతానియమాలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, ఎంవీఐ అధికారులు

సంక్షిప్తంగా..

బ్యాక్‌లాగ్ పరీక్షల టైంటేబుల్ విడుదల : డిచ్‌పల్లి, ఆగస్టు 1 : టీయూ పరిధిలో ఎంఈడీ నాల్గో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ 2వ, 3వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈనెల 6 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారిణి ఆచార్య ఎం.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.

● **నేడు జాబ్‌మేళా:** కంఠేశ్వర్, ఆగస్టు 1: నిరుద్యోగ యువత కోసం ప్రైవేట్‌రంగంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి లక్ష్మణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శివాజీనగర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే జాబ్‌మేళాలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9581768413, 9948748428, నంబర్లను సంప్రదించాలని కోరారు.

● **రేపటి నుంచి తీజ్:** ఖిలీల్‌వాడి, ఆగస్టు 1 : ఈ నెల 3 నుంచి తీజ్ నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యురాలు, మాజీ కార్పొరేటర్ చాంగ్‌బాయి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో శుక్రవారం సాయంత్రం తీజ్ ప్రారంభిస్తామని తెలిపారు. వైద్యులు సులోచన, చంద్రకళ, హరికృష్ణ పాల్గొన్నారు.

● **గుండెపోటుతో కంప్యూటర్ ఆపరేటర్ మృతి:** ఖిలీల్‌వాడి, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎండి. అతరుల్లా గురువారం ఉదయం విధులు నిర్వర్తిస్తుండగా గుండెపోటు వచ్చి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఆయూష్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

● **'నేడు అమ్మ పేరిట ఒక మొక్క' :** కంఠేశ్వర్, ఆగస్టు 1: జిల్లాకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 'అమ్మ పేరిట ఒక్క మొక్క' కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 9.50 గంటలకు నిర్వహించనున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఆకాశవాణి నిజామాబాద్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

● **'ఇంటింటా ఇన్నోవేటర్'కు దరఖాస్తులు:** కంఠేశ్వర్, ఆగస్టు 1: ఇంటింటా ఇన్నోవేటర్-2024కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ఇన్నోవేటర్ సెల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బుద్ధవరపు వాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3లోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఆవిష్కరణలను ఆగస్టు 15న ప్రదర్శించడానికి ఆహ్వానిస్తామని, ఆకర్షణీయమైన ఆవిష్కరణలకు గుర్తింపుతోపాటు మద్దతు లభిస్తుందని తెలిపారు. వివరాలకు pr-tsic@telangana.gov.in, 9441191829 సంప్రదించాలని సూచించారు.

● **నేడు ధ్రువపత్రాల పరిశీలన:** టీయూ పరిధిలో డోస్ట్ ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశానికి 2024-25వ సంవత్సరానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి పీహెచ్‌సీ (దివ్యాంగులు)/ సీఏపీ / ఎన్‌సీసీ, స్పోర్ట్స్, తదితర కరిక్యులర్ ఆక్టివిటీస్) విద్యార్థులకు శుక్రవారం ధ్రువపత్రాల పరిశీలన ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని కో- ఆర్డినేటర్ ఆచార్య కె. సంపత్ కుమార్ తెలిపారు. సందేహాలుంటే 8374406322 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

● **రైతుల అభిప్రాయ సేకరణ:** ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 1: ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజాగౌడ్ జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న పెర్కిట్, చేపూర్, కోటార్మూర్ గ్రామాల రైతులతో మాట్లాడారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

● **ఎల్‌వోసీ అందజేత:** ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 1: గోవిందపేట్ గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ గుండె సంబంధిత వ్యాధితో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి రూ.2.50లక్షల ఎల్‌వోసీని అందజేసినట్లు మాజీ సర్పంచ్ మూగ ప్రభాకర్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

ధర్పల్లి/కోటగిరి/బోధన్/భీమ్‌గల్/బాల్కొండ, ఆగస్టు 1: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఇటీవల బదిలీ కాగా గురువారం పలువురు బాధ్యతలు స్వీకరించారు. బోధన్ ప్రభుత్వ మధుమలంచ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఇన్‌చార్జి డీఐఈవో రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనాథ్